

సమ్మయ్యనగర్‌లో వరద బాధితురాలు ఇంటిని పరిశీలిస్తున్న సీఎం (ఫైల్)



హనుమకొండలో కేయూ రోడ్‌లోని సమ్మయ్యనగర్ వద్ద వరద (ఫైల్)

- ఉమ్మడి వరంగల్ జిల్లాకు రూ.12.12 కోట్లు విడుదల
- వరంగల్ నగరంలో 8,059 ఇళ్లు దెబ్బతిన్నట్లుగా గుర్తింపు
- ఒక్కో ఇంటికి రూ.15 వేల చొప్పున రూ.12.08 కోట్లు కేటాయింపు
- మహబూబాబాద్‌లో 16 ఇళ్లకు రూ.2.40 లక్షలు, ములుగులో 5 ఇళ్లకు రూ.75 వేలు
- పంట నష్టం, మృతుల కుటుంబాలకు విడుదల కాని పరిహారం
- అధికారుల నుంచి ప్రభుత్వానికి నివేదికలు చేరకపోవడమే కారణం

వరద బాధితులకు చేయూత

మొంథా తుపానుతో నష్టపోయిన వారికి ఆర్థిక సహాయం

▪ ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

వరద బాధితులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. గత నెల 31న వరంగల్ నగరంలో పర్యటించిన సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు, మొంథా తుఫాన్‌కు పాక్షికంగా ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు పరిహారం విడుదల చేసింది. అలాగే పంటనష్టంతో పాటు వరదలకు ప్రాణాలు కోల్పోయిన వారి వివరాలను ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. చాలాఇళ్లు నేలమట్టం కాగా, వీరందరికీ పక్కా గృహాలు అందిస్తామని సీఎం ప్రకటించారు. ఈ మేరకు అధికారులు నేలమట్టమైన ఇళ్లను గుర్తించి నివేదికలు తయారు చేస్తున్నారు. అయితే తాత్కాలికంగా చేయూతనిస్తున్నప్పటికీ ముంపునకు శాశ్వత పరిష్కారం చూపించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. పంట నష్టపోయిన రైతులు సైతం పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు. నివేదికలు ఇవ్వటంలో అధికారుల వైఫల్యం తమకు శాపంగా మారుతుందనలో అన్నదాతలు ఉన్నారు.

రూ.12.12కోట్ల సాయం

మొంథా తుఫాన్ ఉమ్మడి జిల్లాను అతాలకుతలం చేసింది. ప్రధానంగా వరంగల్ నగరాన్ని నీటముంచింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. అక్టోబరు 29, 30 తేదీల్లో వాన దంచికొట్టింది. దీంతో వరంగల్, హనుమకొండ, కాజీపేట నగరాల్లో కాలనీల నుంచి జనం బయట అడుగుపెట్టలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్టోబరు 31న వరంగల్ నగరంలో వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. హనుమకొండ కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వరద బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అధికారులు వరద నష్టంపై నివేదికలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల ప్రభుత్వానికి పాక్షికంగా ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు రూ.15వేల చొప్పున ప్రభుత్వం మంగళవారం విడుదల చేసింది.

హనుమకొండ నగరంలో పలు కాలనీల్లో వరద పోటుకు 4,691 ఇళ్లు పాక్షికంగా దెబ్బన్నట్లుగా అధికారులు గుర్తించారు. వీరికి ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున రూ.7.03 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. అలాగే వరంగల్ నగరంలో 3,368 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన వీరికి రూ.5.05 కోట్లను పరిహారంగా మంజూరు చేసింది. నగరంలో మొత్తంగా 8,059 ఇళ్లు దెబ్బతిన్నట్లుగా గుర్తించి రూ.12.08 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. అలాగే వరదలకు మహబూబాబాద్ జిల్లాలో 16ఇళ్లు పాక్షికంగా దెబ్బతినగా, వీరికి రూ.2.40లక్షలు, ములుగు జిల్లాలో 5ఇళ్లకు రూ.75వేలను పరిహారంగా ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తంగా మొంథా తుఫాన్‌కు పాక్షికంగా ఇల్లు దెబ్బతిన్న బాధితులకు ప్రభుత్వం రూ.12.12కోట్ల నిధులు మంజూరు చేయటంతోబాధితుల్లోఆనందంవ్యక్తం అవుతోంది.

ఆస్తి, ప్రాణ నష్టపరిహారంపైనే ఆశలు

మొంథా తుఫాన్‌కు రైతులు విలవిలలాడారు. చేతికి వచ్చే పంటలు పూర్తిగా నీటిపాలయ్యాయి.వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్ జిల్లాల్లో భారీగా పంటలు దెబ్బతినగా, ములుగు, భూపాలపల్లి, జనగామ జిల్లాల్లో పాక్షికంగా పంటల్లో ఇసుకమేటలు వేశాయి. ప్రధానంగా పత్తి, వరి, మిరప, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. పత్తి వానలకు తడిసి ముద్దయింది. దీంతో రైతులు తీవ్రశోకంలో ఉన్నారు. ప్రభుత్వం అందించే సాయం కోసం ఎదురుచూస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తన పర్యటనలో పంట నష్టం వాటిల్లిన రైతులకు ఎకరాకు రూ.10వేల నష్టపరిహారం చెల్లిస్తామని ప్రకటించారు. అయితే ఇప్పటి వరకు పంట నష్టంపై అధికారులు ప్రభుత్వానికి సమగ్ర నివేదికలు అందించలేదు. పలుమార్లు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ సర్వేల పేరుతో అధికారులు తాత్సారం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా పాక్షికంగా ఇళ్లు దెబ్బతిన్న వారికి (మిగతా 7వ పేజీలో)

ధాన్యం దొంగల ఆటకట్టు

- ఐకేపీ కొనుగోళ్లలో అక్రమాల్లో ప్రధాన సూత్రధారి బెజ్జంకి శ్రీనివాస్ సహా 13 మంది అరెస్టు
- అరెస్టయిన వారిలో శ్రీనివాస్ భార్య, కుమారులు, కోడళు
- కాట్రపల్లి క్లస్టర్ ఏఈవో ఎం.సుప్రియ, ఆమె భర్త కూడా...
- నిందితుల పేరిట వివిధ బ్యాంకుల్లో ఉన్న రూ.54 లక్షల నగదు ఫ్రీజ్
- ప్రధాన సూత్రధారి నుంచి రూ.9.50 లక్షల నగదు స్వాధీనం
- రూ.32 లక్షల విలువ చేసే భూమి పత్రాలు, రూ.8లక్షల విలువ చేసే నెక్సాన్ కారు సీజ్
- ఇప్పటికే ఏడుగురి అరెస్టు.. పరారీలో మరో ఇద్దరు

7లో



స్వాధీనం చేసుకున్న నగదు, భూమి పత్రాలు



వివరాలు వెల్లడిస్తున్న ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్

మేడారానికి నేడు నలుగురు మంత్రులు



ములుగు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, ధనసరి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించనున్నారు. రానున్న మహాజతర నేపథ్యంలో మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వారు పరిశీలించనున్నారు. ఉదయం 11 గంటలకు హెలీకాప్టర్ ద్వారా మేడారానికి చేరుకుంటారు. 11.30 గంటలకు పనులను పరిశీలించి, మధ్యాహ్నం 12 గంటలకు ధికారులతో సమావేశమై పనుల పురోగతిపై సమీక్షిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి హైదరాబాద్ బయలుదేరుతారు.

ఓసీపీ విస్తరణకు భూ సేకరణ పూర్తి చేయాలి

రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్



వ్యూపాయింట్ నుంచి ఓసీపీని పరిశీలిస్తున్న నవీన్‌మిట్టల్

మల్హర్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడిచర్ల ఓసీపీ బ్లాక్-1 విస్తరణకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్ అన్నారు. తాడిచర్ల ఓసీపీ బ్లాక్-1ను జెన్‌కో సీఎండీ హరీశ్, కలెక్టర్ రాహుల్‌శర్మ, థర్మల్, కోల్ డైరెక్టర్లతో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం ఏఎంఆర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ భూ సేకరణ, పునరావాస చర్యలు న్యాయబద్ధంగా, పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయాలని అన్నారు. మైనింగ్ కార్యకలాపాలు, చేపడుతున్న బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ, గనిలో పాటిస్తున్న భద్రత ప్రమాణాలు, పర్యావరణ రక్షణకు తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలను సమీక్షించారు. మైన్ వ్యూ పాయింట్ నుంచి తాడిచర్ల గ్రామాన్ని, వాహన ప్రాంగణం, యంత్రాలను, ఫీడర్ బ్రేకర్‌ను పరిశీలించారు. మైన్ విస్తరణలో భాగంగా భూ సేకరణకు సంబంధించిన పరిహారం పంపిణీ, పునరావాస చర్యలు తదితర విషయాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాడిచర్ల నుంచి కేటీపీపీ వరకు కన్వేయర్ బెల్ట్ నిర్మాణం, రవాణా మార్గం, దూరభారాలపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. కన్వేయర్ బెల్ట్ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. బెల్ట్ నిర్మాణం పూర్తయితే రవాణా భారం తగ్గి సమర్థంగా బొగ్గు పంపిణీ సాగుతుందని అధికారులు ఆయనకు వివరించారు. కేటీపీపీలో 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని మిట్టల్ వారిని ఆదేశించారు. రానున్న రోజుల్లో నిరంతరాయ విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలన్నారు. ఆయన వెంట థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, కోల్ డైరెక్టర్ రాగ్యా, విద్యుత్ శాఖ ఈడీ లక్ష్మయ్య, కేటీపీపీ సీఈ శ్రీప్రకాశ్, ఎస్ఈ ముత్యాలరావు, అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, జెన్‌కో జీఎం మోహన్ రావు, ఏఎమ్మార్ ప్రతినిధులు ఉన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం దీక్ష భగ్నం



దీక్షను భగ్నం చేస్తున్న పోలీసులు

కాటారం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): కాటారం డివిజన్ సమగ్రాభివృద్ధికి రూ 500 కోట్లు కేటాయించాలని కోరుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అత్కూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. దీనిని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ ప్రారంభించారు. కొన్ని గంటల్లోనే పోలీసులు అక్కడికి చేరుకుని దీక్షను భగ్నం చేశారు. దీక్షాపరులను బలవంతంగా పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీక్షా శిబిరంలో శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రూ.500 కోట్ల నిధులు తెచ్చి 100 పడకల ఆస్పత్రి, యువత కోసం పరిశ్రమ, అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, మినీ స్టేడియం, డిజిటల్ లైబ్రరీ, రోడ్ల పునరుద్ధరణ వంటి డిమాండ్లతో దీక్షను చేస్తున్నట్లు శ్రీకాంత్ వెల్లడించారు. దీనికి డీవైఎఫ్ఐ, టీడీపీ, కేవీపీఎస్, బీఎస్పీ, బీఆర్ఎస్ నేతలు మద్దతు తెలిపారని అన్నారు. దీక్షను పోలీసులు భగ్నం చేయడం నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. అభివృద్ధి కోసం నిధులు అడిగితే అక్రమ అరెస్టులు చేయడం దారుణమన్నారు.

ఇప్పటివరకైనా మంత్రి శ్రీధర్‌బాబు ఈ తమ డిమాండ్లను నెరవేర్చకపోతే ఆయన ఇంటిని ముట్టడిసామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నవీన్, వివిధ సంఘాల నేతలు సుజాత, స్వాతి, శ్రీధర్, శృతి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT BHUPALLPALLY

S.O.P No. 3 Of 2025

Between
Boddu Venkati ...Plaintiff
Vs
The LIC of India, Rep by its Divisional Manager & Another ...Defendants

To,
All Concerned
Notice:
Whereas the above named Plaintiff have filed a suit for U/Sec 372 of Indian Succession Act, the Petitioner is the Class-1 Legal heir of Deceased Late Gone Arjaiah The Said case is Posted on **28-11-2025** for your Appearance at **10.30. a.m** Before the said Court

Therefore you are hereby Directed to appear before the said Court along with Documents to claim your defense if any. Otherwise the Matter will be decided exparte against you.

// By Order of the Honorable Court //

Sd/-KVLN HARI BABU & P. SATHISH,
Advocate
Bhupalpally, Cell: 9666178900

కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

సీఐటీయూ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి



మహాసభలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మాధవి

గోవిందరావుపేట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సీఐటీ యూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి అన్నారు. మండల కేంద్రంలో సీఐటీయూ ములుగు జిల్లా మూడో మహాసభను ఎమ్డీ.దావూద్, సమ్మక్క, నీలాదేవి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. అంతకుముందు మేడారం రోడ్డు నుంచి పీఎస్ఆర్ గార్డెన్ వరకు కార్మికులు భారీ ర్యాలీ నిర్వహిం చారు. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన మాధవి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసిందని దుయ్యబట్టారు. నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను సజీవసమాధి చేసిందని విమర్శించారు. 8గంటల కార్మికుల శ్రమకాలాన్ని 12 గంటలు చేస్తూ జీవో ఇచ్చారని, ఈ పనివిధానం వల్ల కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. కార్మికులకు కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, తదితర సామాజి క సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశి వ, రైతుసంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు గుండెబోయిన రవిగౌడ్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కొప్పుల రఘుపతి, కట్ల నర్సింహచారి, సోమ మల్లారెడ్డి, చిట్టిబాబు, గరిగ ఐలయ్య, సద్దాంహుస్సేన్, సాయిబాబు, రాజు, శ్రావ్య, మురళి పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపర్చునది ఏమనగా ! నా క్లయింటు **ముంద్రాతి రఘుపతి**,తండ్రి: కీ.శే. వీరయ్య, నివాసము : భూపాలపల్లి గ్రామము & మండలము, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గారి కోరిక మేరకు ఈ ప్రకటన జారీ చేయుచున్నాను. నా క్లయింటు గారికి జి.పి.ఏ ద్వారా పొందిన వ్యవసాయ భూమి మల్లంపల్లి గ్రామ పంచాయితీ, గ్రామము & మండలము, ములుగు జిల్లాలో గల మల్లంపల్లి గ్రామ రేవెన్యూ శివారులో గల సర్వే.నెం : **355/1 మింజాంలే, ఎ॥8-00గుంటలు మరియు సర్వే.నెం: 40/1/4, 40/1/11, 40/1/12, 40/1/15 మరియు 40/1/22 లో ఎ॥5-00గుంటలు** కలిపి మొత్తం ఎ॥13-00గుంటలు గల భూమిని నేను అగ్రిమెంటు **తేది: 23-07-2018** రోజున అగ్రిమెంటు చేసుకొని కొంత మొత్తం చెల్లించినది. నా క్లయింటు అయిన ముంద్రాతి రఘుపతి గారు **1) శ్రీకాంత దాలియ, భర్త : నారాయణదాస్ దాలియ 2) శ్రీధర్ దాలియ, తండ్రి: నారాయణదాస్, 3)మహ్మద్ పాషా,తండ్రి : సర్వర్, 4) మహ్మద్ కమాలొద్దిన్,తండ్రి : యం.డి. షర్ఫొద్దిన్** గారలపై ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, ములుగు గారి కోర్టులో దావా వేసినారు.జడ్జి దావా **ఓ.ఎస్.నెం.2/2024**, జడ్జి కేసు కోర్టులో కేసు పెండింగ్‌లో కలదు.ఐతెలావుండగా సదరు నా క్లయింటు గారికి ఏలాంటి సంబంధం లేని వ్యక్తులు 1) శ్రీకాంత దాలియ, భర్త : నారాయణదాస్ దాలియ 2) శ్రీధర్ దాలియ, తండ్రి: నారాయణదాస్, 3)మహ్మద్ పాషా, తండ్రి : సర్వర్, 4) మహ్మద్ కమాలొద్దిన్, తండ్రి : యం.డి. షర్ఫొద్దిన్ గారలకు ఏ విధమైన యాజమాన్య హక్కులు లేకున్నా సదరు పైన సుదహరించిన వ్యవసాయ భూమిని ఇతరులకు అమ్మజూపుతున్నారని తెలియ వచ్చింది. కావున ఎవరేని పైనసుదహరించిన వ్యవసాయ భూమిని పై వారల వద్ద కొనుగోలు చేసినా అన్యాక్రాంతము చేసినా నా క్లయింటు తీసుకోబోవు సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులవుదురని ఇందు మూలముగా హెచ్చరించనైనది. **జడ్జి భూమికి గల హద్దులు:- సర్వే.నెం: 355/1 మింజాంలే ఎ॥8-00గుంటలకు గల హద్దులు: తూర్పు** : జి.శ్రీనివాస్ రావు మరియు ఎ.ధర్మారెడ్డి గారల వ్యవసాయ భూములు,**పడమర**: మధుకాన్ గారి వ్యవసాయ భూమి, **ఉత్తరం** : అమ్మినవారు (శ్రీధర్ దాలియ)గారి వ్యవసాయ భూమి, **దక్షిణం** : గోనుపల్లి రైతుల వ్యవసాయ భూములు. **సర్వే.నెం: 40/1/4, 40/1/11, 40/1/12, 40/1/15 మరియు 40/1/22 మింజాంలే ఎ॥5-00గుంటలకు గల హద్దులు :- తూర్పు**: గద్దం లక్ష్మి గారి వ్యవసాయ భూమి, **పడమర**: గద్దం సాంబయ్య గారి వ్యవసాయ భూమి **ఉత్తరం** : కావేటి బిక్షపతి గారి వ్యవసాయ భూమి, **దక్షిణం**: గుట్ట

సం/- ఇ.రాజశేఖర్ రెడ్డి, అడ్వకేట్
ఇ.నెం: 2-5-531/3, రోడ్ నెం.4 శ్రీగణేష్ రెసిడెన్సీ, హనుమకొండ జిల్లా. సెల్.నెం :9247110033

పంక్చర్ షాపు నిర్వాహకుడి ఆత్మహత్య



వివరాలు 8లో

కిరాణా షాపులో చోరీ



దొంగలు పగులకొట్టిన డోర్‌ను పరిశీలిస్తున్న పోలీసులు

కాటారం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దేవరాంపల్లిలోని ఓ కిరాణా షాపులో సోమవారం రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి నగదును అపహరించారు. బాధితుడు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... దేవరాంపల్లిలోని బస్టాప్‌ వద్ద అనంతుల రాజసమ్మయ్య కిరాణా షాపు నిర్వహిస్తున్నాడు. రాత్రి 8.30 గంటలకు దుకాణం బంద్ చేసి వెళ్లిన రాజసమ్మయ్య మంగళవారం ఉదయం షెట్టర్ తెరవగా కౌంటర్, పక్కన టేబుల్ డ్రా తీసి ఉంది. అందులోని సుమారు రూ. 30 వేల నగదు చోరీకి గురై ఉన్నాయి. షాపు వెనుక భాగం నుంచి తలుపులు బద్దలు కొట్టి దొంగలు లోపలికి చొరబడినట్టు బాధితుడు గుర్తించాడు. సంఘటన స్థలాన్ని ఎస్సై శ్రీనివాస్ పరిశీలించారు. క్లూస్, ఫింగర్‌ప్రింట్ టీం వచ్చి ఆధారాలు సేకరించాయి. షాపులో సీసీ కెమెరాలు ఉండగా కొద్ది రోజుల నుంచి అవి పనిచేయడం లేదని తెలుస్తోంది. ఈ విషయాన్ని గమనించిన వారే దొంగతనానికి పాల్పడి ఉంటారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

టీచర్ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి

గణపురం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులకు రావాల్సిన వివిధ రకాల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో టీపీఎఫ్‌టీ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పీఆర్సీ గడువు ముగిసి రెండేళ్లు పూర్తయిందని గుర్తుచేశారు. అయిప్పటికీ పీఆర్సీ ప్రకటించక ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న టీచర్ల బిల్లులు, డీఏలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమన్నారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సేవానాయక్, జగపతి రావు, సాంబయ్య, శ్రీనివాస్, మైలారం, బుద్దారం, గణపురం, ధర్మరావుపేట, చెల్పూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపిక


ప్రీతి

చిలుపూర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్‌లో 14న నిర్వహించే రాష్ట్ర స్థాయి అథ్లెటి క్స్ పోటీలకు పల్లగుట్ట ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని జీడీ ప్రీతి ఎంపికైనట్లు హెచ్‌ఎం యల్లంభట్ల విజయ్ కుమార్, పీఈటీ దేవ్‌సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల ఆవరణలో ప్రీతిని ప్రత్యేకం గా అభినందించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ వరంగల్ జిల్లా కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జరిగిన ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ మీట్‌లో 600 మీటర్ల జూనియర్ గర్ల్స్ విభాగంలో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికైందని పేర్కొన్నారు.

అప్పుల బాధతో ఆత్మహత్య


ఎల్లయ్య (ఫైల్)

రఘునాథపల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌లో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. గ్రామానికి చెందిన శాగ ఎల్లయ్య (55)కు భార్య, కుమారుడు ఉన్నాడు. కూలినాలీ చేసుకుని కుటుంబాన్ని పోషిం చుకుంటున్నాడు. కుమారుడికి వివాహం కాగా, బతుకు దెరువు కోసం హైదరా బాద్ వెళ్లి అక్కడే చిన్న ఉద్యోగం చేసుకుంటున్నాడు. గ్రామంలో ఉంటున్న ఎల్లయ్య కొద్దిగా అప్పు చేశాడు. అప్పు చెల్లించకుంటే గ్రామంలో పరువు పోతుందనే మనస్తాపంతో గ్రామ శివారులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుమారుడు ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

13న ఎక్సైజ్ వాహనాల వేలం

తొర్రూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): గుడుంబా, నల్లబెల్లం తదితర కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలను వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ బి.అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొర్రూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలను ఈ నెల 13వ తేదీ గురువారం ఉదయం 8 గంటలకు వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు ఆదేశాల మేరకు జిల్లా సూపరింటెం డెంట్ సమక్షంలో ద్విచక్ర, కార్లు, డీసీఎం, ఇతర వాహనాలను వేలం వేస్తారని, ఆసక్తిగలవారు ముందుగా 50శాతం దరావత్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

డిగ్రీ కళాశాలలో విద్యా దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థులు

తొర్రూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యాదినో త్సవాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం బహుబాషా కోవిదుడు అని, విద్యావ్యవస్థలో పలు సంస్కరణలతో పునాదిరాళ్ల వేశారని కొనియాడారు. విద్యా ర్థులందరూ ఆయన జీవిత చరిత్ర చదివి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనం తరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రవీందర్, సునీల్, సుజాత, పార్వతి, శాంతికుమార్, అశోక్‌రెడ్డి, సోమేశ్వర్ ఉన్నారు.

నలుగురు మావోయిస్టుల లొంగుబాటు?

వాజేడు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ-చత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ల్లోని తార్లగూడ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం నలుగురు మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు సమాచారం. ఈనెల 5, 6 తేదీల్లో అన్నారం- మరిమల్ల అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు, డీఆర్‌జీ బలగాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకోగా ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం విదితమే. ఈ క్రమంలో సరిహద్దులో ఉన్న తార్లగూడ పోలీస్‌స్టేషన్‌లో నలుగురు మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ పోలీసులతకు లొంగిపోయినట్లు సమాచారం. లొంగిపోయిన మావోయిస్టులు మద్దేడు ఏరియా కమిటీకి చెందిన వారుగా తెలుస్తోంది. అయితే వారి వివరాలను అక్కడి పోలీసులు ఇంకా వెల్లడించలేదు. .

ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి


మాట్లాడుతున్న దంతాలపల్లి యూనియన్ బ్యాంకు మేనేజర్

దంతాలపల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి):యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులు తాము అందించే సేవలను వినియోగించుకోవాలని బ్యాంకు మేనేజర్ అజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో యూబీఐ 107వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కేక్ కట్‌చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో యూనియన్ బ్యాంకు సేవలను సకాలంలో అందిస్తూ ఖాతాదారుల మన్నలను పొందుతున్నామన్నారు. బ్యాంకు ఆధ్వర్యంలో వ్యవసాయ రుణాలు, గృహ, వివిధ వాహనాల రుణాలు, ఇతర వ్యక్తిగత రుణాలు సైతం అందిస్తున్నామన్నారు. ఖాతాదారులు, రుణదారులు తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లించి బ్యాంకు అధికారులకు సహకరించాలన్నారు. దంతాలపల్లి యూనియన్ బ్యాంకును ఖాతాదారులు ఆదర్శంగా నిలిపేందుకు లావాదేవిలు, తీసుకున్న రుణాలను తిరిగి చెల్లింపులో అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు సేవలను సకాలంలో వినియోగించుకుంటున్న వారికి బ్యాంకులు తిరిగి వివిధ రుణాలు ఇచ్చేందుకు ముందుంజలో ఉందన్నారు. దంతాలపల్లి యూబీఐ మండలంలోని అన్ని గ్రామాల ఖాతాదారులకు సేవలను అందిస్తుందన్నారు. బంగారు తాకట్టుపై రుణాలతో పాటు వివిధ సేవల్లో పాలుపంచుకుంటుందన్నారు. జిల్లాలోనే యూనియన్ బ్యాంకు ఆదర్శంగా నిలిచిందన్నారు. అందరి సహకారంతో బ్యాంకు సేవలను సకాలంలో అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రామేశ్వర్ ఠాకూర్, ఇతర బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన శిక్షలు


డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ రాజ్‌కుమార్‌గౌడ్

మరిపెడ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని మరిపెడ సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ డ్రైవర్లను హెచ్చరించారు. మంగళవారం మరిపెడ సర్కిల్‌లోని మరిపెడ, సీరోల్, చిన్నగూడూరు పోలీస్‌స్టేషన్ల పరిధికి చెందిన ఆటో, కారు, లారీ, డీసీఎంల డ్రైవర్లకు మరిపెడ పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించి సీఐ మాట్లాడారు. రోజు రోజుకు డ్రైవర్ల అజాగ్రత్తల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహనాలకు అన్ని పత్రాలు ఉండాలని, వాటికి మంచి పిట్నెస్ ఉండేలా డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్డు సూచిక బోర్డుల నియమాలు పాటిస్తూ డ్రైవ్ చేయాలన్నారు. ఓవర్ స్పీడ్ అజాగ్రత్తతో డ్రైవింగ్ చేసి ఇతరుల ప్రాణాలను బలిచేయొద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు, పిల్లలకు వాహనాలు ఇవ్వడం పెద్ద నేరమని గుర్తుచేశారు. ఈ సమావేశంలో మరిపెడ, సీరోల్, చిన్నగూడూరు ఎస్సైలు ఈ.వీరభద్రరావు, కోటేశ్వర్‌రావు, సంతోశ్, ప్రవీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ సురేందర్‌రెడ్డికి డాక్టరేట్



మరిపెడ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.సురేందర్‌రెడ్డి వృక్షశాస్త్రంలో కేయూ డాక్టరేట్ పొందారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఈయన ఇన్ వివో అండ్ ఇన్ విట్రో స్టడీస్ ఆన్ సం ఎతినో మెడిసినల్ ప్లాంట్స్ ఆఫ్ భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణపై అనేక పరిశోధన లు చేసి మంగళవారం డాక్టరేట్ పట్టా అందుకున్నారు. సురేందర్ రెడ్డిని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్, సహచర అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

జిల్లాస్థాయి వ్యాస రచనలో బహుమతి


కీర్తనను అభినందిస్తున్న పాధ్యాయులు

చిన్నగూడూరు (మరిపెడ), నవంబరు11 (ఆంధ్రజ్యోతి) : జిల్లాస్థాయి టీ-షాట్ వ్యాస రచన పోటీలలో చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన జడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థి జి. కీర్తన ద్వితీయ స్థానం దక్కించుకుంది. ఇటీవల ఈ పోటీలు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగాయి. ఈ విద్యార్థిని మంగళవారం ఆ స్కూల్ ఇన్‌చార్జి హెచ్‌ఎం రహమాన్, ఉపాధ్యాయులు, గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ అభినందించింది.

ఆడపిల్లలే రేపటి లక్ష్మీ స్వరూపులు


ఆడపిల్లల తల్లులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి

మరిపెడ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : ఆడపిల్లలే రేపటి లక్ష్మీ స్వరూపులని మరిపెడ ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె మరిపెడ మునిసిపాలిటీ పరిధిలోని దేశ్యాతండా అంగన్‌వాడీ కేం ద్రాన్ని సందర్శించి ఆడపిల్లల తల్లుల సమావేశం నిర్వ హించారు. ఆ తండాకు చెందిన ఓ తల్లి ఇటీవల కాన్పు కాగా, ఆమెకు రెండోసారి ఆడపిల్లల పుట్టింది. ఇద్దరు ఆడపిల్లలేనని ఆ తల్లి పురటిబిడ్డను ఇతరులకు ఇవ్వడాని కి సిద్ధపడగా కౌన్సెలింగ్ ఇచ్చి ఆమె మనసు మార్చారు. ఆడబిడ్డ లే ఇంటికి లక్ష్మీ స్వరూపులని గుర్తుచేశారు. అంగన్‌వాడీ టీచర్ వసుమతి, హెల్పర్, తల్లుల కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

పశుపోషణతో ఆర్థికాభివృద్ధి సాధ్యం


పశువులకు టీకాలు వేస్తున్న మండల ఇన్‌చార్జి పశు వైద్యాధికారి

పెద్దవంగర, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పశుపోషణతో ఆర్థికాభివృద్ధి సాధ్యమని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని బొమ్మకల్ గ్రామ శివారు సర్పంచ్ తండాలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజన్‌లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. గాలికుంటు వ్యాధి వైరస్ పశువులకు సోకడం వల్ల పశువులలో ఉత్పాదక శక్తి, సామర్థ్యం తగ్గుతుందన్నారు. అప్రమత్తంగా ఉండి చికిత్సను చేయించాలన్నారు. జీవనోపాధిని పెంపొందించుకోవాలని కోరారు. పశువులకు సరైన ఎద లక్షణాలను గుర్తించి కృత్రిమ గర్భధారణ చేయించాలని సూచించారు. జీవాలకు పశు సంవర్ధకశాఖ చేపడుతున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. పశువులకు టీకాలు వేసి చెవి పోగు, వాటి యజమాని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి పశువైద్యధికారి బి.రాజశేఖర్, ఎల్‌ఎస్‌ఏలు సంధ్య, అనిల్, హసన్, గ్రామస్థులు నెహ్రూనాయక్, దేవ, బొజ్యా, సోమాని, రవి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

దంతాలపల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని మండలంలోని దాట్ల గ్రామ ప్రత్యేక అధికారి (స్పెషల్ ఆఫీసర్) కొమ్మూరపు కృష్ణయ్య అన్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్తి బిజిలీ యోజన, మోడల్ సోలార్ విలేజ్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని దాట్ల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవడం హర్షణీయమన్నారు. ఆసక్తి ఉన్న వారు సోలార్ విద్యుత్ వాడకంపై దృష్టి సారించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతోనే ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. దాట్ల గ్రామంలోని ప్రజలు సోలార్ వాడకం, పథకం పొందేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ పంచాయతీ కార్యలయాన్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూలక్ష్మి, ఇతర అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ల వేతనాలను విడుదల చేయాలి

దంతాలపల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): గత మూడు నెలలుగా వేతనాలు విడుదల కాక ఫీల్డ్ అసిస్టెంట్‌లు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆ సంఘం మండల అధ్యక్షుడు ఇమ్మడి రంజిత్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో గడుపుతున్న తమ కుటుంబాలపై మారుతున్న ప్రభుత్వాలు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వేతనాలను విడుదల చేసి తమ కుటంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు విజయ, ఫీల్డ్‌అసిస్టెంట్లు వెంకన్న, జగన్, వెంకన్న పాల్గొన్నారు.

విత్తన విక్రయాలకు రశీదులు తప్పని సరి

దంతాలపల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఫర్టిలైజర్ షాపుల యాజమానులు యాసంగి పంట సాగుకు తీసుకుంటున్న విత్తనాల విక్రయాలకు సంబం ధించిన రశీదులను రైతులకు తప్పక ఇవ్వాలని వ్యసాయాధికారి వాహిని అన్నారు. మంగళవారం ఆమె మండల కేంద్రంలో మాట్లాడుతూ రైతులకు విత్తనాలు విక్రయించేటప్పుడు తప్పక రశీదులు, స్టాక్ రిజిష్టర్‌తో పాటు రోజు వారి విత్తనాల విక్రయం రిజిష్టర్లను అందుబాటులో ఉంచాలన్నారు. రైతుల సౌకర్యార్థంగా ధరల పట్టికను అందుబాటులో ఉంచాలన్నారు. నిషేధిత పురుగు మందుల విక్రయం జరిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో దీక్షిత్‌కుమార్, శిరీష, ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

వడివడి.. హడావిడి

ఆదరబాదరగా మేడారం పనులు ● త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ఆతృత ● అధికారుల పర్యవేక్షణ లోపం



మేడారంలో జరుగుతున్న దేవస్థానం అభివృద్ధి పనులు

ములుగు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మేడారం అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. అయితే.. పైకి అలా క నిపిస్తున్నా అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా వాటిని కాంట్రాక్టర్ హడావిడిగా కానిచేస్తున్నారని తెలుస్తోంది. వనదేవతల దేవస్థానం పునరుద్ధణ కోసం రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించి అందుకు అనుగుణంగా శాశ్వత పనులకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. ఇందులో భాగంగా సమ్మక్క-సారలమ్మల గద్దెల పునరుద్ధరణ, గోవిందరాజు, పగిడిద్దరాజుల గద్దెల మార్పు, ప్రాకారం, భక్తుల క్యూలైన్లు, వాటిపై షెడ్లు, వాచ్ టవర్లు, రాతికట్టడాలు, తదితర పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం వందలాది కోట్లు ఖర్చు చేస్తోంది. ఈ పనులను 90 రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేసింది.

వందేళ్లు నిలుస్తాయా?

ఈక్రమంలో దేవస్థానం పునాది పనులను 20 రోజుల్లో కానిచ్చేశారు. ఆ పునాదిపై వంద టన్నులకు పైగా రాతి శిలలను ఏర్పాటు చేయనుండగా సిమెంట్, కాంక్రీట్, ఐరన్‌తో నిర్మిస్తున్న బేస్‌మెంట్‌కు కనీసం 20 రోజుల పాటు వాటర్ క్యూరింగ్ చేయాల్సి ఉందని నిపుణులు అంటున్నారు. అయితే.. అంత సమయం లేదనే సాకుతో హడావిడిగా పనులను చేపట్టి బేస్‌మెంట్‌పై రాతి శిలలను ఈ వారం రోజుల్లో ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. పిల్లర్లు, రాతి శిలల బరువును తట్టుకోవాల్సిన బెస్‌మెంట్ గట్టిగా లేకుంటే వందల ఏండ్ల పాటు కట్టడాలు నిలుస్తాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పనుల్లో పర్యవేక్షణ కరువు..

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మేడారం అభివృద్ధి పనులకు అధికారుల పర్యవేక్షణ కరువైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 24 గంటలు జరుగుతున్న పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ కలెక్టర్, మంత్రులు వచ్చినప్పుడు మాత్రమే అధికారులు ఇక్కడికి వస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఓ ఫీల్డ్ సూపర్‌వైజర్‌ను ఉంచి రోజు వారీ పనుల వివరాలను అధికారులు ఫోన్ల ద్వారా తెలుసుకుని ప్రభుత్వానికి నివేదికను పంపిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు నిత్యం పనులను పర్యవేంక్షించేలా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

నేడు మేడారంలో నలుగురు మంత్రుల పర్యటన..

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో బుధవారం నలుగురు మంత్రులు పర్యటించనున్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, ఎస్సీ, ఎస్టీ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రానున్నారు. మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వారు పరిశీలించనున్నారు. ఉదయం 11 గంటలకు హెలీక్యాప్టర్ ద్వారా మేడారానికి చేరుకుని 11.15 గంటలకు తల్లులను దర్శించుకోనున్నారు. 11.30 గంటలకు పనులను పరిశీలించి, మధ్యాహ్నం 12 గంటలకు హరిత హోటల్‌లో అధికారులతో సమావేశమై పనుల పురోగతిపై సమీక్షించనున్నారు. అనంతరం లంచ్ చేసి మధ్యా 2 గంటలకు తిరుగు ప్రయాణం కానున్నారు.

చీపురు చేతపట్టి.. శ్రమదానం చేసి

రెండో రోజూ కొనసాగిన ట్రైయినీ ఐఏఎస్‌ల పర్యటన


లెంకలగడ్డలో శ్రమదానం చేస్తున్నట్రైయినీ ఐఏఎస్ అధికారులు

మహదేవపూర్ రూరల్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి) : ఫీల్డ్ స్టడీ అండ్ రీసెర్చ్ ప్రోగ్రాంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలోని లెంకలగడ్డలో ట్రైయినీ ఐఏఎస్ అధికారుల పర్యటన రెండో రోజు మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా ట్రైయినీ ఐఏఎస్ అధికారులు ఆదిత్య సింగ్, మయాంక్ ఖండేల్‌వాల్, ఎస్.మణిమాల, విశాల్ సింగ్, పవార్ అక్షయ్ విలాస్, రితిక రాత్ శ్రమదానం చేశారు. చీపురు చేతబట్టి వీధులు శుభ్రం చేశారు. స్వచ్ఛ్‌భారత్ కావాలంటే గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం ఆవశ్యమన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లతో మాట్లాడారు. వైద్య ఆరోగ్య, వ్యవసాయ, విద్య, పంచాయతీరాజ్, విద్యుత్, అటవీ శాఖల వారీగా అందుతున్న సేవలను, నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అన్ని వర్గాల ద్వారా సేకరించిన సమాచారంతో 2030 నాటికి లెంకలగడ్డను సిరుల గడ్డగా మార్చేందుకు యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేశారు. అనంతరం మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీని ట్రైయినీ ఐఏఎస్ అధికారులు సందర్శించారు. బ్యారేజీ గురించి ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని టస్సర్ కాలనీని సందర్శించి పట్టు వస్త్రాలను పరిశీలించారు. వారి వెంట ఎంపీడీవో సాయిపవన్ తదితరులు ఉన్నారు.

రామప్పలో బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు


రామప్ప దేవాలయం ఆవరణలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

వెంకటాపూర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ ఉగ్రదాడుల నేపథ్యంలో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామప్ప దేవాలయంలో మంగళవారం బాంబు స్క్వాడ్ తనిఖీలు జరిగాయి. సాయంత్రం జాగిలం, మెటల్ డిటెక్టర్లతో రామప్ప ఆలయానికి చేరుకున్న పోలీసులు పరిసరాలను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. పర్యాటకుల రాకపోకలు, అనుమానితులపై నిఘా పెంచారు. ఒక్కసారిగా పోలీసు బలగాలు రామప్పకు చేరుకోవడంతో స్థానికులు తొలుత అయోమయానికి గురయ్యారు. మొత్తానికి రామప్పలో ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

వ్యర్థ వస్తువులతోనూ ఆదాయం పొందొచ్చు

● ఎన్‌జీసీ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్



మాట్లాడుతున్న ఎన్‌జీసీ పీడీ విద్యాసాగర్

కాటారం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పరిసరాలతో పాటు ఇళ్లల్లోనూ వెలువడే చెత్త, ఈ-వేస్ట్ నుంచి ఉపయోగకరమైన వస్తువులను తయారు చేసి, మంచి ఆదాయాన్ని పొందొచ్చని నేషనల్ గ్రీన్ కార్ప్స్ (ఎన్‌జీసీ) స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ అన్నారు. పర్యావరణ విద్యలో భాగంగా 'వేస్ట్ టు వెల్త్' డివిజన్ స్థాయి ప్రదర్శన కార్యక్రమం కాటారం జడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం జరిగింది. మంథని నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లోని 23 పాఠశాలలకు చెందిన విద్యార్థులు వివిధ రకాల పనికివచ్చే, అలంకరణకు ఉపయోగపడే వస్తువులను తయారు చేసి ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా హాజరైన పీడీ విద్యాసాగర్ వాటిని తిలకించారు. పర్యావరణాన్ని కాపాడటానికి, కాలుష్యనియంత్రణకు ఈ 'వేస్ట్ టు వెల్త్' కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి స్వామి, కాటారం ఎంఈవో శ్రీదేవి, జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం సోమలింగం, ఫిజిక్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గండు రాజబాపు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లను తరలించకుంటే ఆందోళన చేస్తాం

సింగరేణి యాజమాన్యానికి భూనిర్వాసితుల అల్టిమేటం

కృష్ణకాలనీ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఓసీ-2లో డెంజర్ జోన్‌లో ఉన్న ఆకుదారివాడ, ఫక్కీర్‌గడ్డ ఇళ్లను తరలించడంలో సింగరేణి యాజమాన్యం కాలయాన చేస్తోందని, ఇకనైనా స్పందించకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని ఆయా గ్రామాల భూనిర్వాసితులు బుర్ర మనోజ్‌గౌడ్, బుర్ర రాజయ్యగౌడ్, ఆముదాల రమేష్, ఇస్లావత్ సమ్మయ్య, బుర్ర సాయి కిషోర్, బీమనాదం హరి, రవి, రాజు తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు ఓ ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ భూములు, పంట పొలాలు కోల్పోయి తాము రోడ్డున పడాల్సిన పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమార్లు హామీలతో మభ్యపెడుతూ వస్తున్న సింగరేణి యాజమాన్యం తమ సమస్యను పరిష్కరించుకుండా తాత్సారం చేస్తోందని విమర్శించారు.



వార్షిక పరీక్ష ఫీజుల చెక్‌ను అందజేస్తున్న జీఆర్‌కే సంస్థ ప్రతినిధులు

జీఆర్‌కే ఫౌండేషన్ ఉదారత

టెన్త్ విద్యార్థుల వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపు

ఖిలా వరంగల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు జీఆర్‌కే (గంటా రవికుమార్) ఫౌండేషన్ ముందుకు వచ్చింది. వరంగల్ శివనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల వార్షిక పరీక్ష ఫీజు డబ్బులను ఫౌండేషన్ చెల్లించింది. ఈ మేరకు సంస్థ ప్రతినిధులు.. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేంద్రస్వామికి చెక్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివనగర్ బిడ్డగా గంటా రవికుమార్ తన పేరుతో ఫౌండేషన్ స్థాపించి నిరుపేద విద్యార్థులను ఆదుకునేందుకు సంకల్పించారని తెలిపారు. విద్యకు పేదరికం అడ్డుకారాదని, నిరుపేద విద్యార్థుల్ని ఆదుకునేందుకు ఫౌండేషన్ తన వంతు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా 8, 9, 10వ తరగతి చదివే పేద విద్యార్థులకు డిసెంబరు 1 నుంచి ఉచిత ట్యూషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ఎమ్డీ రఫీ, కందుకూరి విజయ్‌కుమార్, సామల శ్రీనివాస్, పాలకుర్తి విక్రమ్‌గౌడ్, కాశీ రాజు తదితరులు పాల్గొన్నారు.

'ధాన్యం' దొంగల ఆటకట్టు

● ఐకేపీ కొనుగోళ్లలో అక్రమాల్లో ప్రధాన సూత్రధారి బెజ్జంకి శ్రీనివాస్ సహా 13 మంది అరెస్టు

● అరెస్టయిన వారిలో శ్రీనివాస్ భార్య, కుమారులు, కోడళ్లు..

వరంగల్ క్రైం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ జిల్లాలోని శాయంపేట మండల కేంద్రంతో పాటు కాట్రపలి ఐకేపీ సెంటర్‌లో నకిలీ రైతుల పేరిట ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి రూ.2కోట్ల 10 లక్షలు లూటీ చేసిన 22మంది నిందితుల్లో ఇప్పటికే ఏడుగురిని అరెస్టు చేయగా, తాజాగా 13 మందిని అరెస్టు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్ వెల్లడించారు. మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ.. 2024- 25 రబీ సీజన్‌కు సంబంధించి శాయంపేట, కాట్రపల్లి ఐకేపీ సెంటర్లలో అక్రమాలు జరిగాయని సివిల్ సప్లయీస్ శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్టోబరు 11న శాయంపేట పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశామన్నారు.

బెజ్జంకి శ్రీనివాస్ ప్లాన్

కమలాపూర్ మండలానికి చెందిన బెజ్జంకి శ్రీనివాస్‌కు రబీ సీజన్ సమయంలో పత్తిపాకకు చెందిన బండ లలిత పరిచయమైంది. ఈ క్రమంలో లలిత, ప్రైవేట్ ట్యాబ్ ఆపరేటర్ వాంకుడోతు చరణ్‌సింగ్ సహకారంతో బెజ్జంకి శ్రీనివాస్‌తో కుమ్మక్కై శ్రీనివాస్ కుటుంబసభ్యుల పేరుతో పాటు తమను నకిలీ రైతులుగా సృష్టించారు. వీరిందరి పేరిట 312 ఎకరాల ప్రభుత్వ పోడుభూమి ఉన్నట్లుగా, అందులో 9,100 క్వింటాళ్ల ధాన్యం పండించినట్లుగా సృష్టించారు. ఏఈవో సుప్రియ సహకారంతో టోకెన్ బుక్స్ తీసుకొని ఏవో లాగిన్ ఐడీలో చరణ్, లలిత తప్పుడు సమాచారం నమోదు చేశారు. ఈ క్రమంలో 15 మంది నకిలీ రైతుల అకౌంట్‌లలోకి ప్రభుత్వ కార్పొరేషన్ నిధి నుంచి రూ.2.10 కోట్లు జమ అయ్యాయి.

నకిలీ ఎంట్రీలు చేసినందుకు చరణ్‌సింగ్, లలితలు ఒక్కో క్వింటాకు రూ.120 చొప్పున రూ.10,92,000, బెజ్జంకి శ్రీనివాస్ ఒక్కో క్వింటాకు బోనస్ పేరిట రూ.40 లక్షలు, మిల్లింగ్ చార్జ్ పేరిట రూ.4లక్షలు జమ అయిన డబ్బుల్లో నుంచి పొందాడు. ప్రధాన సూత్రదారి బెజ్జంకి శ్రీనివాస్ నకిలీ రైతుల అకౌంట్‌ల నుంచి రూ.కోటి 32లక్షలు డ్రా చేసి తన కుమారులైన పున్నం, శివకుమార్‌లపై కమలాపూర్ మండలం వంగిడిపల్లి గ్రామంలో ఎకరం భూమి కొనుగోలు చేశారు. రూ.8లక్షలతో హైదరాబాద్‌లోని కన్సల్టెన్సీలో టాటా నెక్సాన్ కారు కొనుగోలు చేశారు. మిగతా రూ.కోటి 6లక్షలతో గత సీజన్‌తో పాటు ప్రస్తుత సీజన్‌కు సంబంధించిన షార్టేజ్ ధాన్యం కొనుగోలుకు ఖర్చుచేసి మరో మిల్లర్‌లో భద్రపరచగా సివిల్ సప్లయీస్ అధికారుల పరిశీలన కోసం అప్పగించారు.

ఈ మేరకు విచారణ చేసిన పోలీసులు మంగళవారం కమలాపూర్‌కు చెందిన ప్రధాన సూత్రదారి బెజ్జంకి శ్రీనివాస్, ఆయన భార్య బెజ్జంకి శోభారాణి, పెద్ద కుమారుడు పున్నం చారి, రెండో కుమారుడు శివకుమార్, చిన్న కుమారుడు చందు, కోడళ్లు నవత, శ్రీనవ్య, బంధువులు వెల్దారి కళ్యాణ్, వేంనూరి శ్రీనివాస్, వేంనూరి ఉదయలక్ష్మీ, చిరంచ చందు, కాట్రపల్లి క్లస్టర్ ఏఈవో ఎం.సుప్రియ, బండ లలిత భర్త రజినీకర్‌రెడ్డిని అరెస్టు చేశారు.

నిందితులకు సంబంధించిన వివిధ బ్యాంకు అకౌంట్‌లలో ఉన్న రూ.54 లక్షల నగదును ఫ్రీజ్ చేయడంతో పాటు రూ.53 లక్షల 84 వేల 134 విలువ గల రెండు ల్యాండ్ డాక్యుమెంట్స్, టాటా నెక్సాన్ కారు, ప్రధాన నిందితుడి నుంచి రూ.9లక్షల 50 వేల నగదు సీజ్ చేయగా, జమ అయిన డబ్బుల్లో నుంచి సివిల్ సప్లయీస్ శాఖకు లారీ ట్రాన్స్‌ఫోర్ట్ కాంట్రాక్టర్ సుదాటి రాజేశ్వర్‌రావు రూ.4లక్షల 14 వేల 134 చెల్లించినట్లు గుర్తించడంతో పాటు గతంలో అరెస్టు అయిన చరణ్‌సింగ్ నుంచి రూ.20 వేలు స్వాధీనం చేసుకున్నారు. కాగా, నిందితులను పట్టుకొని, ఆస్తులను స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి డీసీపీ నగదు రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో ఏసీపీలు మధుసూదన్, సతీష్‌బాబు, శాయంపేట సీఐ రంజిత్‌రావు, టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ బాబులాల్, శాయంపేట ఎస్సై పరమేశ్వర్, దామెర ఎస్సై అశోక్ పాల్గొన్నారు.

సబ్సిడీ టార్పాలిన్లు ఎక్కడ!?

● ఏడేళ్లుగా నిలిచిన పంపిణీ ● ప్రకృతి విపత్తుల నుంచి పంట ఉత్పత్తులకు రక్షణ కరువు

● బయటి వ్యక్తుల నుంచి అద్దెకు తెచ్చుకుంటున్న వైనం ● అదనపు భారంతో అన్నదాతల సతమతం

వర్ధన్నపేట రూరల్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి) : ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఉత్పత్తులను ఆరబెట్టుకోవడానికి, వర్షాల నుంచి పంటను కాపాడుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో అకాల వర్షాల నుంచి పంట ఉత్పత్తులను కాపాడుకునేందుకు టార్పాలిన్లు రైతులకు ఇప్పుడు అత్యవసరం. దీంతో గతంలో ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై టార్పాలిన్లను రైతులకు సరఫరా చేసేది. కానీ గత ఏడు సంవత్సరాల నుంచి ప్రభుత్వం టార్పాలిన్ల పంపిణీని నిలిపివేసింది. మార్కెట్లో టార్పాలిన్ల ధరలు అధికంగా ఉండటంతో టార్పాలిన్లను కొనలేక రైతులు అద్దెకు తెచ్చుకుంటూ పంటను కాపాడుకుంటున్నారు.

ఏడేండ్లుగా నిలిచిన పంపిణీ

వర్షాలు, ప్రకృతి విపత్తుల నుంచి పంటలను రక్షించుకోవడానికి వ్యవసాయ శాఖ గతంలో సబ్సిడీపై రైతులకు టార్పిలిన్లు అందించేది. మార్కెట్లో రూ. 2500 లభించే టార్పాలిన్లను 50 శాతం సబ్సిడీతో రూ. 1250 కే ప్రభుత్వం రైతులకు అందించేంది. ప్రభుత్వం రాయితీపై సరఫరా చేసే టార్పిలిన్లు నాణ్యతతో పాటు ఎక్కువ కాలం మన్నికగా ఉండేవి. ఈ విధంగా 208 వరకు ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై పంపిణీ చేసింది. రైతులుకూడా వాటిని తీసుకోవడానికి పోటీ పడేవారు. ప్రతిసారి ఆశించిన మే టార్పాలిన్లు రాకపోవడంతో ఉన్నంత మేరలో అధికారులు రైతులకు అందించేవారు. కానీ 2018 తర్వాత సబ్సిడీ టార్పాలిన్ల జాడే లేదు. వాటికోసంరైతులు ఏడేళ్లుగా ఎదురు చూస్తేనే ఉన్నారు.

అదనపు భారం

జిల్లాలోని పెద్ద గ్రామాలు, పట్టణ శివారుల్లో పలువురు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి టార్పాలిన్లు కిరాయిలకు ఇస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ఒక్కో టార్పాలిన్ రోజుకు రూ. 15-25 వరకు ప్రాంతాల వారీగా అద్దెకు ఇస్తున్నారు. ధాన్యం ఆరబెట్టుకోవడానికి సాధారణంగా ప్రతి రైతుకు కనీసం 6-10 టార్పాలిన్లు అవసరం అవుతుండగా, వాటిపై ప్రతిరోజు సుమారు రూ. 100-200 వరకు భారం పడుతోంది. ఇలా రోజుల తరబడి టార్పాలిన్లను అద్దెపై తీసుకువస్తే రైతులకు రూ. వెయ్యికి పైగా ఖర్చవుతోంది. దీంతో టార్పాలిన్ల అద్దె భారం మోయలేపోతున్నట్లు రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గతంలో మాదిరిగా టార్పాలిన్లను సబ్సిడీపై అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఆయా గ్రామాల్లో దాదాపు రైతులు ఎక్కువగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన బస్తాల టార్పాలిన్లనే వాడుతున్నారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రాజు అనే వ్యక్తి గుంటూరు నుంచి వచ్చి టార్పాలిన్లను రైతులకు ఇస్తున్నాడు. నమ్మకమైన వ్యక్తులకే ఇస్తానని, గత కొన్ని సంవత్సరాలుగా ఈ సీజన్‌లో వస్తానని చెపుతున్నాడు. ఇలా తనతో పాటు చాలా మంది ఆయా ప్రాంతాల్లో వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నట్లు చెపుతున్నాడు.



ఇల్లంద మార్కెట్ యార్డులో ధాన్యం రాశులపై కప్పిన బస్తాల టార్పాలిన్

కన్న బిడ్డ సాకడం లేదు

● ఆమెకు ఇచ్చిన భూమిని తిరిగి బదలాయించండి

● తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన వృద్ధురాలు



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న తాళ్ల లక్ష్మి

ఎల్కతుర్తి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆస్తిని చేజిక్కించుకున్న కూతురు తన సంరక్షణ చూడటం లేదని ఓ తల్లి కుమార్తెకు రాసి ఇచ్చిన భూమిని తిరిగి తన పేర బదలాయించాలని తహసీల్దార్‌కు మంగళవారం వినతిపత్రాన్ని అందజేసింది. బాధితురాలు లక్ష్మి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్కతుర్తి మండలం గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన తాళ్ల లక్ష్మి-రాజమౌళి దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. భర్త అనారోగ్యంతో, కుమారుడు ప్రమాదవశాత్తు మృతి చెందారు. లక్ష్మి పేర ఉన్న 4 ఎకరాల వ్యవసాయ భూమిలో 3 ఎకరాలు కుమార్తెల పేర పట్టా మార్పిడి చేయించింది. ఒక ఎకరం భూమిని ఖర్చుల కోసం అమ్మేశారు.

భీమదేవపల్లి మండలం మాణిక్యపూర్‌కు చెందిన పెద్ద కుమార్తె బుర్ర లీలా, మహారాష్ట్రలోని సిరివంచలో ఉంటున్న రెండో కుమార్తె దాసరి లక్ష్మిలు తల్లి సంరక్షణ చూస్తున్నారు. కానీ, ఎల్కతుర్తి మండలం పెంచికల్‌పేట గ్రామానికి చెందిన చిన్న కుమార్తె బొనగాని సుమలత తనను పట్టించుకోవడం లేదని, కనీసం ఫోన్‌లు కూడా మాట్లాడటం లేదని తల్లి లక్ష్మి ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో తనను సాకని చిన్న కుమార్తెకు గోపాల్‌పూర్ గ్రామ శివారులోని చెరువు కింద ఇచ్చిన వ్యవసాయ భూమిని తిరిగి తన పేర బదలాయించాలని తహసీల్దార్ ఐతరాజు ప్రసాద్‌రావుకు వినతిపత్రాన్ని అందజేసి వేడుకుంది.

వరికి మద్దతు ధర దక్కాలంటే..

● కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి ● తేమశాతం 17లోపు ఉండేలా ఆరబెట్టాలి



వరిధాన్యాన్ని ఆరబెడుతున్న మహిళారైతు (ఫైల్ ఫోటో)

వర్ధన్నపేట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఈ వానాకాలం సీజన్‌కు సం బంధించి వరి కోతలు మొదలయ్యాయి. ఇప్పుడిప్పుడే పంట చేతికొస్తోంది. ఇప్పటికే కొన్ని మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాగా, మరో వారంలోగా అన్ని చోట్ల ప్రారంభం కానున్నాయి. ఆరుగాలం శ్రమించి వరి పంట పండించిన రైతులు తమ పంటకు ప్రభుత్వం మద్దతు ధర పొందాలంటే కొన్ని జాగ్రత్తలు పాటించక తప్పదు. ముఖ్యంగా ధాన్యం అరబోయకుండా మార్కెట్‌కు తీసుకెళ్తే మద్దతు ధర రాక నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు వరి కోతల నుంచి అమ్మకం వరకు తగిన జాగ్రత్తలు పాటిస్తే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందవచ్చని వర్ధన్నపేట మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ పేర్కొన్నారు.

కోతకు ముందు, తర్వాత ఇవి పాటించాలి

వరి గింజలన్నీ బంగారు రంగులోకి వచ్చిన తర్వాతనే కోతలు ప్రారంభించాలి. వరి కోతకు ముందు పొలంలో ఉన్న కల్తీ మొక్కలను తీసివేయాలి. కోతకు 15 నుంచి 20 రోజులు ముందే నీటి తడులు ఆపివేయాలి. 1010 రకం వరి గింజలు బంగారు రంగులోకి వచ్చే వరకు ఆగితే రాలిపోతాయి. ఈ ఒక్క రకాన్ని గోధుమ రంగులోకి రాగానే కోయాలి. కోసిన వరి మెదళ్లను నాలుగు రోజులు పాటు బాగా ఎండనివ్వాలి. అనంతర ఒక్కో రకం వరి వేర్వేరు కల్లాలు చేసి టార్పాలిన్‌లలో వరి మెదలు వేసి ట్రాక్టర్ల ద్వారా నూర్పిడి చేయాలి. ఒక రకానికి చెందిన వరి ధాన్యాన్ని మరోరకం వరి ధాన్యంతో కలపొద్దు. పొలం వద్దే సరైనా గ్రేడింగ్ చేయాలి. గడ్డిని తీసివేసి గింజలన్నీ కుప్పగా పోసి గాలిపంకల సహాయంతో (తాలు గింజలు) నాణ్యత లేని గింజలు లేకుండా శుభ్రంగా తూర్పారా పట్టాలి. ధాన్యంలో 17 శాతంలోపు తేమ ఉండే వరకు ఆరబెట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే మద్దతు ధర వచ్చే అవకాశాలు ఉంటాయి. హార్వేస్టర్‌తో కోస్తే మొదటిసారి పోసే డబ్బాను వేరుగా పోయాలి.

ఆ తరువాత కోసినవన్నీ ఒక చోట పోయాలి. ఇలా చేయడం వల్ల కల్తీ ప్రమాదం తప్పుతుంది. వడ్లను సిమెంట్ కల్లాలు లేదా టార్పాలిన్ షీట్లపై ఆరబెట్టాలి. రెండు, మూడు రోజులు బాగా ఎండేలా కాళ్లతో కలియదున్నాలి. పంట కోశాక సరిగా ఆరబెట్టకపోతే గింజలు రంగు మారి, పంట నాణ్యత తగ్గుతుంది. పంటను అరబెట్టే సమయంలో రాళ్లు, మట్టి పెళ్లలు, చెత్తా చెదారం వంటి వ్యర్థ పదార్థాలు చేరకుండా జాగ్రత్త వహించాలి. నిల్వ చేసే పక్షంలో గోనే సంచులను కింద వేయకుండా కవర్లు పరిచి లేదా బల్లలపై బస్తాలు నెట్టుగా వేయాలి. పురుగులు ఆశించకుండా లీటరు నీటికి 5 ఎంఎల్ మలాథియాన్ మందును కలిపి బస్తాలపై పిచికారీ చేయాలి. ఎలుకల నుంచి రక్షించుకోవడానికి బస్తాల మధ్య జింక్ పాస్పేట్ ట్యాబ్లెట్లు ఉంచాలి. ఒక రోజు తలుపులు పూర్తిగా మూసివేసి గాలి చొరబడకుండా జాగ్రత్తలు వహించాలి. ఇలా చేయడంతో ఎలుకలు లేకుండా పోతాయి. మరుసటి రోజు నుంచి తలుపులు తీయొచ్చు.

నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి

వరి ధాన్యం ఏ గ్రేడ్ రకం క్వింటాకు ప్రభుత్వం రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369 మద్దతు ధర ప్రకటించింది. ఈ ధర దక్కాలంటే రైతులు ధాన్యంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి. తేమ శాతం 17 శాతంలోబడి తాలు 1శాతం, మటిపెళ్లలు, రాళ్లు (పాడైన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం, పూర్తిగా కాని, ముడుచుకుపోయిన ధాన్యం, తక్కువ రకం మిశ్రమం, ఆరు శాతం లోబడి తదితరవి) లేకుండా చేసుకోవాలి.

రైతులు తీసుకురావాల్సిన పత్రాలు

ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటప్పుడు రైతులు ఆధార్ కార్డు జిరాక్స్, భూమి పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, రైతు బంధుకు అనుసంధానమైన బ్యాంకు అకౌంట్ బుక్కు జిరాక్స్, ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఫోన్ నంబర్‌లను వెంట తెచ్చుకోవాలి. కౌలు రైతులు సైతం ఆధార్ కార్డు, బ్యాంకు పాసుబుక్కు, కౌలు ఇచ్చిన రైతు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్‌లతో పాటు ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఫోన్ నంబర్, ఆయ మండలాల వ్యవసాయ అధికారిచే జారీ చేయబడిన కౌలు సర్టిఫికేట్‌లను సమర్పించాల్సి ఉంటుంది.

ఎస్‌హెచ్‌జీ సభ్యులకు చీరలు

● జిల్లాలకు చేరుకుంటున్న స్టాకు ● గ్రామాల వారీగా అందజేతకు ఏర్పాట్లు

● ఒకే రకమైన డిజైన్ రంగుల్లో చీరలు ● రెండు జిల్లాలకు 5.54 లక్షల చీరల రాక



పొదుపు సంఘాల మహిళలకు పంపిణీ చేయనున్న చీర

హనమకొండ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యులకు చీరలను పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పొదుపు సంఘాల మహిళలకు వాస్తవంగా దసరా, బతుకమ్మ సంబరాల సందర్భంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం మొదట భావించింది. ఆ మేరకు అన్ని జిల్లాలకు చీరెల స్టాక్‌ను పంపించింది. కానీ వివిధ కారణాల వల్ల పంపిణీ వాయిదా పడింది. ఇప్పుడు తాజాగా ఈనెల 19వ తేదీన ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఎస్‌హెచ్‌జీ మహిళలకు కానుకగా అందరికీ ఒకే రకమైన రీతిలో (యూనిఫామ్) రూపంలో అందజేయనున్నారు. ఈ మేరకు అన్ని జిల్లాల డీఆర్‌డీవో అధికారులకు ఆదేశాలు వచ్చాయి. అయితే పంపిణీ తేదీకి సంబంధించి ఇంకా స్పష్టమైన ఆదేశాలు రానట్టు తెలిసింది.

గతంలో...

గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని 18 ఏళ్లు నిండిన, తెల్లరేషన్‌కార్డు కలిగిన వారందరికి బతుకమ్మ చీరెలను పంపిణీ చేసింది తెలిసిందే. గత ప్రభుత్వం రేషన్‌కార్డులో పేరున్న ప్రతీ మహిళకు రేషన్ డీలర్ల ద్వారా బతుకమ్మ చీరలను పంపిణీ చేసింది. కాగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా పొదుపు సంఘాల్లో సభ్యులుగా ఉన్నవారికి అక్కా చెల్లెళ్లకు రేవంత కానుక పేరుతో ఏడాదికి రెండు చేనేత చీరలను పంపిణీ చేయనున్నారు. ఇందుకు అవసరమైన చీరలు ఇప్పటికే జిల్లాలకు రాగా, వాటిని గోదాముల్లో భద్రపరిచారు. వరంగల్, హనుమకొండ జిల్లాలకు వచ్చిన చీరలను వరంగల్‌లోని ఏనుమాముల గోదాముల్లో భద్రపరిచారు.

5.54 లక్షల చీరలు

వరంగల్, హనుమకొండ జిల్లాలకు కలుపుకొని మొత్తం 5.54 లక్షల చీరలు పంపిణీ చేయనున్నారు. హనుమకొండ జిల్లా పరిధిలో సెర్ప్ పరిధిలో 397గ్రామైక్య సంఘాలు, 10225 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. వీటిలో 1.12 లక్షల మంది సభ్యులు ఉన్నారు. వీరితో పాటు మెప్మా సభ్యులను కూడా కలుపుకుంటే మొత్తం 2.80 లక్షల మంది సభ్యులు ఉన్నారు. వరంగల్ జిల్లాలో 435 గ్రామైక్య సంఘాలు, 11358 స్వయం సహాయక సంఘాలు, వీటిలో 1,23,013 సభ్యులు ఉన్నారు. మెప్మా సభ్యులతో కలుపుకొని 2.74 లక్షల మంది సభ్యులు ఉన్నారు. ఈ మేరకు చీరెలను అందజేస్తారు.

మొదటి విడతగా ఒక్కో మహిళకు ఒక చీరను అందించనున్నారు. ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల ప్రకారం పంపిణీ చేపట్టనున్నట్లు డీఆర్‌డీవో అధికారులు తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలు అందించడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన ఉద్దేశంగా ఈ పంపిణీ ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. నాణ్యత విషయంలో ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. జిల్లా కేంద్రాలకు చేరుకున్న ఈ చీరలను మండలాల్లోని స్టాక్ పాయింట్లకు తరలిస్తారు. మండలాల్లో చీరలను నిల్వ చేసే స్టాక్ పాయింట్లను ఇప్పటికే గుర్తించారు. ఇక్కడి నుంచి గ్రామాల వారీగా ఎస్‌హెచ్‌జీ సభ్యులకు అందించనున్నారు.

ఇదే మొదటి సారి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళా సంఘాలకు చీరలను ఇవ్వడం ఇదే మొదటిసారి. గత సంవత్సరం ఇవ్వలేదు. అంతకు ముందు బీఆర్‌ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు, మెప్మా సభ్యులకు కూడా చీరెలను పంపిణీ చేసేది. మహిళకు రెండు రకాల చీరలను అందించనుండగా.. ఇందులో 6.30 మీటర్ల చీరలు, 9 మీటర్ల చీరెలు ఉంటాయి. ప్రస్తుతం ప్రభుత్వం అందించనున్న చీరలు చేనేతవి కావడమే కాకుండా చాలా మన్నికగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఒక్కొక్క చీర సుమారు రూ.800 విలువ ఉంటుందని చెబుతున్నారు. ఎస్‌హెచ్‌జీ సభ్యులకు పంపిణీచేసే చీరలను వరంగల్ జిల్లాతో పాటు కరీనగర్, సిరిసిల్ల జిల్లాలోని పలు ప్రాంతాల్లో తయారు చేయించారు. టెస్కో పెట్టిన ఆర్డర్ ప్రకారం ఆ సంస్థ ఇచ్చిన డిజైన్, రంగుల మేరకే చీరలను నేశారు.

వరద బాధితులకు చేయూత

(5వ పేజీ తరువాయి)

ప్రభుత్వం పరిహారం మంజూరు చేయటంతో పంటనష్టం పరిహారంపై రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. అలాగే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర దలకు అనేకమంది మృతిచెందారు. మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు 10మంది వరకు మృతి చెందినట్లుగా అధికారులు ప్రాథమికంగా గుర్తించినట్లుగా సమాచారం. వరద మృతుల వివరాలు ప్రభుత్వానికి చేరకపోవటంతో ప్రాణ నష్టపరిహారం చెల్లింపుల్లో జాప్యం జరుగుతుందనే విమర్శలున్నాయి. కలెక్టర్లు జోక్యం చేసుకుని పంట, ప్రాణ నష్టంపై సమగ్రంగా నివేదికలు ప్రభుత్వానికి సకాలంలో చేరేలా చూడాల ని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

శాశ్వత పరిష్కారం ఎప్పుడో..?

క్లౌడ్ బరస్ట్‌లు ఎప్పుడైనా రావొచ్చని, వరదను ఎదుర్కొనేందుకు శాశ్వత పరిష్కారాలు చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటనలో పేర్కొన్నారు. చిన్నపాటి వానకే వరంగల్ నగరం వణికిపోతోంది. కాలనీలన్నీ కూడా జలమయం అవుతున్నాయి. ఈ క్రమంలో వరదల నుంచి నగరా నికి రక్షణేది? అనే చర్చ జరుగుతోంది. ఇటీవల హంటర్‌రోడ్డు, గోపాలపూర్ రోడ్డులో ముంపు కాలనీల ప్రజలు రోడ్డెక్కారు. ముంపు నుంచి తమను శాశ్వతంగా కాపాడాలంటూ ఆందోళనకు దిగారు. చిన్నపాటి వర్షానికి ఈ ప్రాంతాల్లో ప్రజలు నరకం చూస్తున్నారు.

ప్రభుత్వం నగరంలో వరద ముంపును నివారించేందుకు రూ.4,170కోట్ల అంచనా వ్యయంతో భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) కోసం డీపీఆర్‌ను సిద్ధం చేసింది. పరిపాలన అనుమతులు కూడా ఇచ్చింది. యూజీడీ ప్రాజెక్టు తుదిదశకు చేరుకుంది. అయితే యూజీడీ నగరానికి వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారం సాధ్యం కాదని, కొంత వరకు మాత్రమే ఉపశమనం లభిస్తుందనే చర్చ జరుగుతోంది. నగరంలో కబ్జాలకు గురైన నాలాలు, చెరువుల శిఖం భూములకు విముక్తి కల్పించే సంకల్పం అధికారుల్లో కని పించటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో వర్షం వరద కాలువల నుంచి బయటకు వెళ్లే పరిస్థితి లేక కాలనీల్లోకి చేరుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలను నగర పాలక అధికారులు పాటించి అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని నగరవాసులు కోరుతున్నారు.

నాడు కళాపోషణ.. నేడు భిక్షాటన..

» ఆర్థిక ఇబ్బందులతో భారమైన కుటుంబ పోషణ

» దయనీయంగా మారిన అంధ సోదరులు జీవనం

పాలకుర్తి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : ఇద్దరూ సోదరులే.. ఒకరు పుట్టుకతోనే చూపు కోల్పోతే.. ఇంకొకర చిన్నతనంలో అనారోగ్యంతో కోల్పోవాల్సి వచ్చింది. అయితేనేం వారు గొంతు సవరించి గళం విప్పితే విన్నవారంతా మంత్రముగ్ధులు కావాల్సిందే. హార్మోనియం, ఫ్లూటు, తబలా, పియానో ఇలా ఏది వాయించారంటే చిన్నాపెద్దా తేడాలేకుండా అక్కడి నుంచి కదలడం కష్టమేననడంలో అతిశయోక్తి కాదు. కానీ, ఆదరణ లేక ఆ అంధ కళాకారులకు కుటుంబాన్ని పోషించుకునేందుకు భిక్షాటన చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఇద్దరు అంధ సోదరులు దయనీయస్థితిపై ప్రత్యేక కథనం..

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన మారోజు పుల్లయ్య, సుశీల దంపతులకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమారుడు పదేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, రెండో వారు కులవృత్తి చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మూడు, నాలుగో కుమారుడు భీష్మాచారి, శంకరాచారి ఇద్దరూ అంధులే. భీష్మాచారికి పుట్టుకతోనే చూపు కోల్పోగా, శంకరచారి ఆరో తరగతి చదివే సమయంలో వచ్చిన అరుదైన వ్యాధితో అంధత్వం వచ్చింది.



వాయిద్యాలతో అంధ కళాకారులు భీష్మాచారి, శంకరాచారి

చిన్న రేకుల షెడ్డులోనే జీవనం..

భీష్మాచారికి భార్య ఉమారాణి, ఇద్దరు కుమార్తెలు సృజన, జ్యోతి ఉన్నారు. శంకరాచారికి భార్య సునీత, కుమార్తె అఖిల ఉంది. గూడులేక చిన్నపాటి రేకుల షెడ్డులోనే కాలం వెళ్లదీస్తున్నారు. భీష్మాచారి ఉదయం వేళలో మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం మెట్లపై, గ్రామాల్లో ఇద్దరు సోదరులు భిక్షాటన చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ మాత్రమే ప్రధాన జీవనాధారమైంది. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని అంధ కళాసోదరులు కోరుతున్నారు. శంకరాచారి భార్య సునీత కూలీ పనులు చేసుకుంటోంది.

భిక్షాటన చేస్తున్న అంధ కళాకారులు

భీష్మాచారికి 53 ఏళ్లు ఉండగా, తమ్ముడు శంకరాచారికి 48 ఏళ్లు ఉన్నాయి. చిన్ననాటి నుంచి తమకున్న కళను నమ్ముకుని జీవించారు. పదేళ్ల క్రితం వరకు పాఠశాలలు, గ్రామాల్లో ప్రత్యేక ప్రదర్శనలు ఇచ్చారు. దాతలు ఇచ్చింది తీసుకుని జీవించేవారు. ఆయా ప్రదర్శనలో సినీ, భక్తి, జానపద గీతాలకు వినసొంపుగా ఆలపించే వారు. అంతేకాదు, హర్మోనీయం, ఫ్లూటు, తబలా, పియానో లాంటివీ అద్భుతంగా వాయించే వారు. రానురాను వారి కళకు ఆదరణ లేకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. దీంతో చేసేదేమీ లేక భిక్షాటన చేస్తూ పొట్ట పోసుకుంటున్నారు.

భద్రకాళి ఆలయంలో కార్తీక దీపోత్సవం

వరంగల్ కల్చరల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసోత్సవాలను పురస్కరించుకొని భద్రకాళి దేవస్థానంలో మంగళవారం సాయంత్రం దీపోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భద్రేశ్వర స్వామికి అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కూచిపూడి నృత్యం, కర్ణాటక సంగీతంతో అందరినీ అలరించారు. దీపోత్సవం కార్యక్రమంలో ఈవో రామల సునిత, సిబ్బందితో పాటు లక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

కేటీపీపీలో 800 మెగావాట్ల ప్లాంట్‌ను నిర్మించాలి

హైదరాబాద్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ (కేటీపీపీ-భూపాలపల్లి)లో అదనంగా 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని తెలంగాణ విద్యుత్ ఇంజనీర్ల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జెన్‌కో సీఎండీ ఎస్.హరీశ్‌ను సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సెహ్రా, ఎన్.భాస్కర్ నేతృత్వంలోని ప్రతినిధులు మంగళవారం కలిసి, వినతిపత్రాన్ని అందించారు. విద్యుత్ సంస్థల్లో 1999- 2004 మధ్య కాలంలో నియమితులైన ఇంజనీ ర్లు/ఉ ద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని కోరారు. ఇక విద్యుత్ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఏఈల నియామకం తక్షణమే చేపట్టాలని నివేదించారు. కేటీ పీపీ కర్మాగారం నుంచి తాడిచర్ల బొగ్గు గని దాకా కోల్ కన్వేయర్ విధానాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష

మల్హర్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండల ప్రత్యేకాదికారిగా నియమితులైన వ్యవసాయ శాఖ జిల్లా అధికారి బాపురావు తాడిచర్ల ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో మంగళవారం సమావేశమ య్యారు. పలు అంశాలపై సమీక్షించారు. సమావేశంలో ఎంపీడీవో క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ పటేల్ అడుగుజాడల్లో నడవాలి

ములుగు కలెక్టర్ దివాకర

ములుగు రూరల్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): నవభారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కలెక్టర్ దివాకర అన్నారు. వల్లభ్‌భాయి పటేల్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో యువజన సర్వీసు, క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ వరంగల్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. వల్లభ్ భాయి పటేల్, భరతమాత చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం జరిగిన ఏక్తా ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా సంసానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పనిచే యాలని అన్నారు. మేరా యువ భారత్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ ప్రతి జిల్లా వ్యాప్తంగా ఈ యూనిటీ మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎస్‌వో సర్దార్ సింగ్, సూపరింటెండెంట్ బానోత్ దేవీలాల్, మైరా భారత్ వలంటీర్లు, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.


ఏక్తా ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ దివాకర

మౌలానా సేవలు చిరస్మరణీయం

ములుగు కలెక్టరేట్ (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ మరువలేని వని కలెక్టర్ దివాకర అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీ య విద్యా దినోత్సవంగా నిర్వహించు కుంటున్న నేపథ్యంలో జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వ ర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రప టానికి అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, సంపత్‌రావుతో కలిసి కలెక్టర్ దివాకర, పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉప్పుస త్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో మౌలానా ఆజాద్ పాల్గొన్నారని, ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లింలలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచి అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనేలా కీలకపాత్ర పోషించారని కొనియాడారు. మైనారిటీ వెల్ఫేర్ జిల్లా అధికారి సర్దార్‌సింగ్, డీఎం రాంపతి, డీపీ ఆర్‌వో రఫిక్, కలెక్టరేట్ ఏవో రాజ్‌కుమార్, పర్యవే క్షకులు మహేష్ బాబు, మంజుల, సలీం, రవీందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో..

ఏటూరునాగారం (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్‌కలాం జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డి. నవీన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం తెలంగాణ గీత రచయిత అందెశ్రీ యాదిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యాపకులు పి. జ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్, జీవవేణి, రమేష్, రాజశేఖర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

108 వాహనాన్ని తనిఖీ చేసిన అధికారులు

వెంకటాపురం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం 108 వాహనాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్, మలుగు జిల్లా ఇన్‌చార్జి రాజ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా వాహన రికార్డులను పరిశీలించారు. అనంతరం వాహనంలో నిల్వ ఉన్న మందులు, రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో 108 సిబ్బంది రాధ స్వామి, సతీష్, ప్రవీణ్, కుమారస్వామి పాల్గొన్నారు.

ఘనంగా లివింగ్ గాడ్ చర్చి వార్షికోత్సవం

ఏటూరునాగారం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డులో లివింగ్ గాడ్ చర్చి 24వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దైవజనులు ఎస్.సామ్యూల్ సన్, దైవ సేవకురాలు విజయ, సంఘ పెద్దలు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పాస్టర్లు కేక్ కట్ చేశారు. అనంతరం దైవవాక్యాన్ని బోధించారు. ఈ కార్యక్రమంలో లివింగ్ గార్డ్ చర్చి సంఘం పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

మిర్చి నారుకు పెరిగిన డిమాండ్


మిర్చి నారును విక్రయిస్తున్న వ్యాపారులు

వాజేడు/కన్నాయిగూడెం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ మండలాలైన వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెంలో మిర్చి నారుకు డిమాండ్ బాగా పెరిగింది. ఇటీవల వచ్చిన వరదలు, వర్షాలతో వేసిన మిర్చి మొక్కలు దెబ్బతిన్నాయి. దీంతో రైతులు మిర్చి నారును కోనేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి మిర్చి నారును తీసుకొచ్చి చేన్లలో నాటుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో రైతులు 341 రకం మిర్చి అధికంగా సాగు చేస్తుండటంతో ఆ రకం నారుకు డిమాండ్ ఏర్పడింది. ఒక్కో మొక్కకు సుమారు రూ 1.20 నుంచి రూ. 2 వరకు విక్రయిస్తున్నారు. ఒక్కో ఎకరానికి అదనంగా రూజ 20వేల వరకు పెట్టుబడి అవుతోందని రైతులు అంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు తిరువురుతోపాటు ములుగు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి నుంచి నారు వ్యాపారులు ఏజెన్సీ మండలాలకు వచ్చి మిర్చి నారు విక్రయాలను సాగిస్తున్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

మంగపేట నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం విక్రయాల్లో దళారులను నమ్మి రైతులు మోస పోవద్దని పీఏసీఎస్ ఛైర్మన్ తోట రమేష్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట, కొత్తపేట, బాలన్నగూడెం, కత్తిగూడెం, రాజుపేట, రామచంద్రునిపేట, వాగొడ్డుగూడెం గ్రామాల్లో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సహకారం సంఘం సీఈవో అల్లి గౌరమ్మతో కలిసి మంగళవారం ప్రారం భించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు క్రేందాల్లో మాత్రమే మద్దతు ధర లభిస్తుందని, రైతులు ప్రైవేటు వ్యాపారులు దళారులను నమ్మొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాడబోయిన నరేందర్, అయ్యోరి యానయ్య, ఎగ్గడి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌సీని అమలు చేయాలి

కన్నాయిగూడెం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల పీఆర్‌సీని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకుడు పొడెం కృష్ణ ప్రసాద్ డిమాండ్ చేశారు. మండలంలో జిల్లా అధ్యక్షుడు నల్లబోయిన కోటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జబ్బ రవితో కలిసి ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను ప్రకటించి 45 శాతం పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. తుపాకులగూడెంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మంకిడి రాజశేఖర్, సంఘం ఏటూరునాగారం మండల అధ్యక్షుడు అన్నవరం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చెరువు కట్ట ధ్వంసం

మంగపేట నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) మండలంలోని బోరునర్సాపురం తిమ్మంపేట గ్రామాల ఆయకట్టుకు నీటిని అందించే ఉప్పల నర్సయ్య చెరువు కట్టను గుర్తుతెలియని వ్యక్తులు తవ్వి ధ్వంసం చేశారు. ఈ ఘటన మంగళవారం వెలు గుచూసింది. కొంతమంది తమ పొలాల్లోకి కోత మిషన్లు ట్రాక్టర్లు వెళ్లేందుకు చెరువు కట్టను ధ్వంసం చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా చెరువు కట్టలను ధ్వసం చేయడం సరి కాదని, రెవెన్యూ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థాని కులు కోరుతున్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

ఏటూరునాగారం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగానికి ముప్పు పొంచి ఉందని, దానిని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకుడు బన్ను రవి అన్నారు. ఈనెల 26న ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న భారత రాజ్యాంగ పరిరక్షణ భారీ ర్యాలీని సకల జనులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జస్టిస్ గావాయ్‌పై దాడి, జై భీమ్ నివాదంపై కేంద్ర మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలు, మరో కేంద్ర మంత్రి లలిత్ సింగ్ పేద వర్గాలపై చేసిన వ్యాఖ్యలు హేయమన్నారు. నిత్యంక్రిస్టియన్ మైనారిటీలు, ముస్లింలు, దళితులు, మహిళలపై దాడులు జరుగున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నాయకుడు అలవాలా రాజకుమార్, గుండాల రఘు, మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంపల శివ కుమార్, మాదిగ జాగృతి జిల్లా కార్యదర్శి వానంపల్లి సాంబశివరావు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు బాసారికాని హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మేడారం పనులు పరిశీలించిన కల్యాణి

తాడ్వాయి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర అభివృద్ధి పనులను ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ రేగా కల్యాణి మంగళవారం పరిశీలించారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమె మేడారంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వందల సంవత్సరాలు నిలిచేలా శాశ్వత ప్రాతిపదికన రాతి కట్టడాలతో నిర్మించనున్న దేవస్థానం పనులు వేగం పుంజుకున్నాయని అన్నారు. అభివృద్ధిని ఓర్చుకోలేని కొన్ని పార్టీల నాయకులు రాజకీయ లబ్ది కోసం అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆమె వెంట పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ట్రస్టు బోర్డు మాజీ ఛైర్మన్ లచ్చుపటేల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ తదితరులు ఉన్నారు.

సత్తా చాటిన ఎస్టీ గురుకులం విద్యార్థినులు


ప్రతిభ చాటిన విద్యార్థినులతో ప్రిన్సిపాల్, పీడీ, పీఈటీ

కాటారం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఆస్మితా ఖేలో ఇండియా పోటీల్లో కాటారం గిరిజన సంక్షేమ బాలికల గురుకులం విద్యార్థినులు సత్తా చాటారు. క్రీడారంగంలో మహిళలను ప్రోత్సాహించాలనే ఉద్దేశంతో కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఆస్మితా ఖేలోఇండియా పేరిట పోటీలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా నిర్వహించిన పోటీల్లో వివిధ క్రీడాంశాల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన 10మంది విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, పీడీ గౌతమి, పీఈటీ శ్రీవిద్య, వైస్ ప్రిన్సిపాల్స్ సరిత, కల్పన అభినందించారు.

బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడిగా హాఫీజ్



గణపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడిగా ఎస్.కె.. హాఫీజ్‌ను నియమించారు. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షుడు మోతె కర్నాకర్‌రెడ్డి ప్రకటించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ సమావేశం మంగళవార జరగ్గా ఈ నూతన కమిటీ ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడిగా హాఫీజ్‌తోపాటు ప్రధాన కార్యదర్శిగా వల్లెపు జైపాల్, ఉపాధ్యక్షుడిగా చక్రిని నియమించారు.

ఫేక్ నెంబర్ ప్లేట్ కలిగిన వాహనదారుడిపై కేసు

కృష్ణకాలనీ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఫేక్ నెంబర్లు పెట్టుకొని వాహనాలను ఉపయోగిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ మంగళవారం తెలిపారు. భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్‌కు చెందిన గట్టు వినోద్ వాహనం నెంబర్‌ను భూపాలపల్లి పట్టణంలోని కారల్‌మార్క్స్‌కాలనీకి చెందిన కలవేన మల్లేష్ అనే వ్యక్తి తన వాహనానికి బిగించుకొని తిరుగుతుండగా గుర్తించినట్టు పేర్కొన్నారు. వాహనదారులు ఎవరైనా నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ చేసినా, ఫేక్ నెంబర్ ప్లేట్లు వాడినా కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

'వీవోఏపై ఆరోపణలు అవాస్తవం'

చిట్యాల, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని శాలినిమిత్రా వీవోఏ చందర్, అతడి భార్య ఎంఎస్ అకౌంటెంట్ సరస్వతిపై కొంత మంది చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని వీవో సంఘాల బాధ్యులు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా పని చేస్తూ సంఘం సభ్యుల ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తున్న వీవోఏపై డిఫాల్ట్ సంఘం మహిళలు అవినీతి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. 20 సంఘాల్లో 19 సంఘాల సభ్యులు రుణాలను తీసుకుని సకాలంలో చెల్లిస్తున్నామని, కేవలం ప్రగతి మహిళా సంఘం సభ్యులు నిబంధనలు పాటించకపోవడంతో సదరు సంఘం సభ్యత్వాన్ని ఏకగ్రీవంగా తొలగించేందుకు తీర్మానం చేసినట్టు తెలిపారు. ఈసమావేశంలో శాలినిమిత్రా వీవో సభ్యులు సుందరి, అనూష, నీలవర్ణ, శారద, సరిత, రమ, సులోచన. రమాదేవి, రాజ్యలక్ష్మి, మల్లమ్మ, అర్చన, బాగ్యలక్ష్మి, సుజాత, రమ, అంజలి సరోజన, కరుణ పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ మీడియా జిల్లా కన్వీనర్‌గా సృజన్



భూపాలపల్లిటౌన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మీడియా కన్వీనర్‌గా పుల్ల సృజన్‌ను నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు ఎర్రం సతీష్ కుమార్ మంగళవారం ప్రకటించారు.

కాళేశ్వరుడిని దర్శించుకున్న నవీన్ మిట్టల్

దేవాదాయ శాఖ కమిషనర్ హరీశ్‌తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు

మహదేవపూర్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని రాష్ట్ర ఇందన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ హరీశ్, కలెక్టర్ రాహుల్ శర్మ, థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్‌తో కలిసి ఆలయాన్ని సందర్శించారు. వారికి అర్చకులు, దేవాదాయ శాఖ అధికారులు పూర్ణకుంభం, మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అర్చకుల నుంచి తీర్థప్రసాదాలు అందుకున్నారు. దీనికి ముందు సరస్వతీ పుష్కర ఘాట్‌ను సందర్శించారు. వారి వెంట దేవాదాయ శాఖ డిప్యూటీ కమినర్ సంధ్యారాణి, ఆలయ ఈవో మహేష్ ఉన్నారు


పూజలు చేస్తున్న నవీన్ మిట్టల్, హరీశ్

విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలి

గణపురం (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో ప్రతిభతో పాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలని రాష్ట్ర ఇంధన వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, జెన్కో సీఎండీ హరీశ్ అన్నారు. మంగళవారం సాయంత్రం చెల్పూరులోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులోని డీఏవీ పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి బాస్కెట్ బాల్ కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభతో పాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఆధునిక సదుపాయాలతో కోర్టు నిర్మాణం చేసినందుకు సిబ్బందిని అభినందించారు. ప్రాజెక్టు రెండు దశలను పరిశీలించి విద్యుత్ ఉత్పత్తి, సరాఫరా, బొగ్గు వినియోగం, భద్రతా ప్రమాణాలు, ప్రాణాళిక, బాయిలర్ సెక్షన్, కంట్రోల్‌రూమ్ నిర్వహణ తదతర అంశాలపై ఆరా తీశారు. జెన్కో సీఎండీ కేటీపీపీ గెస్ట్ హౌజ్‌లోనే బస చేసి ఉదయం ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటుచేయనున్నారు. ఈకార్యక్రమంలో కేటీపీపీ సీఈ శ్రీప్రకాశ్, థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, జెన్కో ఈడీ లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ అధికారులపై దేవాదాయ శాఖ కమిషనర్ ఫైర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మహదేవపూర్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి) : గోదావరి మెయిన్ ఘాట్ వద్ద జరుగుతన్న ఆర్చి నిర్మాణంలో జాప్యం పట్ల ఇంజనీరింగ్ అధికారులపై దేవాదాయ శాఖ కమిషనర్ హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సరస్వతీ పుష్కరాల సందర్భంగా చేపట్టిన ఆర్చి నిర్మాణం పూర్తికాకపోవడం ఏమిటని మండిపడ్డారు. కాళేశ్వ రంలో మంగళవారం పర్యటించిన సందర్భంగా అధికా రులపై అస హనం వ్యక్తం చేశారు. 'ఆంధ్రజ్యోతి'లో మంగళ వారం ప్రచురితమైన కథనంపై ఆయన ఈ మేరకు స్పందించారు. ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన ఇంత అలసత్వం ప్రదర్శించడం సరికాదన్నారు. మళ్లీ డిసెం బరులో తాను వస్తానని, ఈలోగా పనులు పూర్తి చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పనుల్లో వేగం, పారదర్శకత తప్పనిసరిగా ఉండాలని.. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయన వెంట కలెక్టర్ రాహుల్ శర్మ ఉన్నారు.

ఎస్‌టీయూ అదనపు ప్రధాన కార్యదర్శిగా మధుసూదన్

ములుగు రూరల్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ఎస్‌టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా ఏళ్ల మధుసూదన్ ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి.సదానంద గౌడ్, జుట్టు గజేందర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. మధుసూదన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన యూనియన్ నాయకు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరంగా పోరాడుతానన్నారు.

తహసీల్దార్ ఎదుట బైండోవర్

కన్నాయిగూడెం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): గుడుంబా విక్రయిస్తున్న మండలంలోని ఏటూరు, ముప్పనపల్లి గ్రామాలకు చెందిన చిట్టి బత్తుల ఘట్టమ్మ, బత్తిని వెంకటలక్ష్మి, బుద్దె ఇందిరను తహసీల్దార్ సయ్యద్ సర్వర్ ఎదుట మంగళవారం బైండోవర్ చేసినట్టు ఎస్సై వెంకటేశ్ తెలిపారు. గుడుంబా అమ్మే వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లిటౌన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో తొమ్మిది, పదో తరగతి చదువుతున్న బీసీ విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఇందిర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. htpps: // telanganaepass. cgggov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

పంక్చర్ షాపు నిర్వాహకుడి ఆత్మహత్య

కాటారం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పంక్చర్ షాపు నిర్వాహకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకా రం.. బీహార్ రాష్ట్రం ముజఫర్‌పూర్ జిల్లా మాన్పూర్ ఆనందికాఫియన్ గ్రామానికి చెందిన ఎం.డి.ఆజం (49) కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధి గంగా రం క్రాస్ రోడ్డు సమీపంలో పంక్చర్ షాపు నిర్వహిస్తున్నాడు. ఇసుక, బొగ్గు లారీలు, టిప్పర్లతోపాటు ఇతర వాహనాలకు పంక్చర్లు చేస్తుండేవాడు. షాపులో ఆజంతో పాటు మరో వ్యక్తి పనిచేసేవాడు. భార్యా పిల్లలను వదిలి ఒంటరిగా ఉంటున్న ఆజం మద్యం తాగేవాడు. బీహార్‌లో ఎన్నికలు ఉండటంతో ఆజం వెంట ఉండే వ్యక్తి అక్కడికి వెళ్లిపోయాడు. ఇప్పటికే కుటుంబంతో దూరంగా ఉన్న ఆజం.. తన వెంట ఉండే వ్యక్తి కూడా వెళ్లిపోవడంతో మానసిక వేదనతో మరింతగా మద్యం తాగుతున్నాడు. జీవితంపై విరక్తి చెందిన ఆత్మహత్య చేసుకున్నాడు.

ముమ్మరంగా పోలీసు తనిఖీలు


వాజేడు మండలం చంద్రుపట్ల వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

వెంకటాపురం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాలెం గ్రామశి వారులో మంగళవారం ఎస్సై కొప్పుల తిరుపతి రావు ఆధ్వర్యంలో స్పెషల్, సీఆర్పీ ఎఫ్ పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈసం దర్భంగా ఎస్సై తిరుపతిరావు భద్రాద్రి కొత్త గూడెం జిల్లా చర్ల మండలం నుంచి వెంక టాపురం, వాజేడు మండలకేంద్రాలకు వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిం చారు. అనుమానిత వ్యక్తుల నుంచి పూర్తి సమాచారాన్ని సేకరించారు.

● వాజేడు (ఆంధ్రజ్యోతి): భూపాలపట్నం-హైదరా బాద్ 163వ జాతీయ రహదారిపై చంద్రుపట్ల వద్ద పేరూరు పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఇటీవల తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అడవుల్లో రెండు రోజుల పాటు మావోయిస్టులకు, పోలీసు లకు ఎదురుకాల్పులు చోటు చేసుకున్న సంఘటనతో ఏజెన్సీలో పోలీసులు అలర్ట్ అయ్యారు. ఎదురుకాల్పుల నుంచి తప్పించుకున్న మావోయిస్టులు తెలంగాణలోకి వచ్చే ఆస్కారం ఉండటంతో సరిహద్దుల్లో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి తెలంగాణలోకి ప్రవేశించి వారిపై నిఘా ఉంచారు. వాహనాల్లో ప్రయాణిస్తున్న వ్యక్తుల వివరాలను, ఆధార్ కారులను పరిశీలిస్తున్నారు. మావోయిస్టులతో సంబంధాలు ఉన్న వ్యక్తులపై సైతం నిఘా పెట్టినట్లు తెలు స్తోంది. సరిహద్దు ఎటువంటి అలజ డులు జరగకుండా పోలీసులు ముమ్మర తనిఖీ చేస్తూ అప్రమత్తం అవుతున్నారు. పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ నేతృత్వంలో సివిల్, సీఆర్పీఎఫ్ బలగాలు తనిఖీల్లో పాల్గొన్నాయి.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ


చిట్యాల పోలీసు స్టేషన్‌ను సదర్శించిన డీఎస్పీ సంపత్‌రావు

చిట్యాల, నవంబరు 11 :(ఆంధ్రజ్యోతి) : స్థానిక పోలీసు స్టేషన్‌ను భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు మంగళవారం సందర్శించారు. వార్షిక తనిఖీలో భాగంగా స్టేషన్ నిర్వహణ, పెండింగ్ కేసుల వివరాలు, రికార్డులు తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమస్యలపై స్టేషన్‌కు వచ్చిన ప్రజలకు భరోసా కల్పించాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం పాటించాలని సూచించారు. కొత్తరకం నేరాలు, సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకోవాలని ఆదేశించారు. సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్, రెండవ, మూడవ ఎస్సైలు హేమలత, ఈశ్వరయ్య, హెడ్ కానిస్టేబుళ్లు సురేందర్, చంద్రమౌళి, గిరి, కానిస్టేబుళ్లు సందీప్, అస్లం జానీ, లాల్‌సింగ్, నాగరాజు, క్రాంతికుమార్, శ్రీనివాస్, రంజిత్, నాగమణి, శ్రావణి, మమత, లలిత హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.